
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త



## మార్చి 2 నుంచి కొండబిట్రగుంట బ్రహ్మోత్సవాలు





**బిట్రగుంట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు మార్చి 2 నుంచి 8వ తేది వరకు అత్యంత వైభవంగా జరగనున్నాయి. జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలలో ఒకటైన శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానానికి ఎంతో మహిమాన్వితమైన చరిత్ర వుంది. గజేంద్ర మోక్షం అనంతరం శ్రీ మహావిష్ణువు ఇక్కడ వెలిసాడని నారద మహర్షి చేత ప్రతిష్టించబడిన ఆలయమని చారిత్రక గాధలను బట్టి తెలుస్తుంది. మండలంలోని 5వ నెంబరు జాతీయ రహదారికి 2 కిలోమీటర్ల దూరంలో, విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని బిట్రగుంట-కావలి రైల్వే స్టేషన్ల మధ్య శ్రీ వెంకటేశ్వరపాళెం స్టేషన్ నుండి అర కిలోమీటరు దూరంలో ఈ ఆలయం వుంది. ప్రతి ఏడాది వార్షిక బ్రహ్మోత్సవాలకు రెండు తెలుగు రాష్ట్రాల నుండే గాకుండా ఇతర రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు విచ్చేసి తమ మొక్కుబడులు చెల్లించుకుంటారు. ఈ ఏడాది కొవిడ్ నిబంధనలు పూర్తిగా ఎత్తివేసిన తర్వాత ఈ బ్రహ్మోత్సవాలకు రెండు లక్షలకు పైగా భక్తులు రావచ్చనే అంచనాలతో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. గతేడాది బ్రహ్మోత్సవాలలో నూతన రథంతో రథోత్సవం నిర్వహించగా ఈ ఏడాది తెప్పోత్సవంలో జీర్ణోద్దరణ పనులు అనంతరం నూతనంగా ఆధునీకరింపబడిన కోనేరులో ఈ ఉత్సవాన్ని నిర్వహించనున్నారు. ఈ క్షేత్రం రెండో తిరుమల దివ్యక్షేత్రంగా తీర్చిదిద్దేందుకు కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తాత్కాలిక అంచనాల ప్రకారం 70 కోట్లతో మాస్టర్ ప్లాన్ రూపొందించి దాతల సహకారంతో, టిటిడి సహకారంతో అభివృద్ధి పనులు చేపడుతున్నారు. తూర్పువైపున రాజగోపురం వివిధ దశల్లో వుండగా, త్వరలో పడమర, దక్షిణ రాజగోపుర నిర్మాణాలను నిర్మించబోతున్నారు. దేవస్థానం దిగువ భాగాన అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు 75 లక్షల రూపాయలతో కార్యనిర్వహణాధికారి కార్యాలయం, అన్నదాన సత్రం నిర్మాణ పనులు ప్రారంభంకానున్నాయి. గ్రామంలో రోడ్లు, డ్రైనేజి నిర్మాణం కోసం కూడా ప్రతిపాదనలు తయారు చేస్తున్నట్లు ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. బ్రహ్మోత్సవాలకు సంబంధించి మార్చి 5 నుండి 7వ తేది వరకు కావలి ఆర్టీసి డిపో నుండి, నెల్లూరు, అల్లూరు, బోగోలు ప్రాంతాల నుండి ప్రత్యేక ఆర్టీసి సర్వీసులు కూడా నడుపుతున్నట్లు ఆర్టీసి అధికారులు తెలిపారు. బ్రహ్మోత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిసి కెమెరాలు అమరుస్తున్నారు.

**ఉత్సవాల వివరాలు...** మార్చి 2 నుండి గిరిప్రదక్షణతో ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాలు 3న శేషవాహనం, 4న హనుమంతసేవ, 5న గరుడ సేవ, 6న తెప్పోత్సవం, గజవాహన సేవ, 7న కళ్యాణం, రథోత్సవం, 8న చక్రస్నానం, ఏకాంత సేవలు నిర్వహించనున్నట్లు ధర్మకర్తల మండలి ఛైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, కార్యనిర్వాహణాధికారి రాధాకృష్ణలు తెలిపారు. ఐదేళ్ల క్రితం దేవస్థాన ప్రాంగణంలో పడమర, దక్షిణ ద్వారాలకు ఇరువైపుల దాతలు ఏర్పాటు చేసిన దేవతామూర్తుల విగ్రహాలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయగా కళాకారులతో వాటికి మరమ్మతులు చేయించి ఆకర్షిణీయంగా తీర్చిదిద్దుతున్నారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తుల కోసం వివిధ సామాజిక వర్గాలకు చెందిన అన్నదాన సత్రాలలో ఉచిత భోజన సదుపాయాలు కూడా కల్పించేందుకు ఆ వర్గాలకు చెందిన సత్రాల నిర్వాహకులు సంసిద్దులవుతున్నారు. వేసవి దాహార్తిని తీర్చేందుకు చలువ పందిళ్ళతో పాటు మజ్జగ, తాగునీటి చలివేంద్రాలు కూడా ఏర్పాటు చేస్తున్నారు.

## భూహక్కు రీసర్వే పనులు వేగవంతం చేయండి



**నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి20, ప్రభాతవార్త** రాష్ట్రప్రభుత్వం చేపట్టిన శాశ్వత భూహక్కు-భూరక్ష పథకం నిర్వహణలో భాగంగా నగర వా్యప్తంగా రీసర్వే పనులు వేగవంతం చేయాలని కమీషనర్ హరిత సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం నిర్వహణపై కార్యాలయంలోని కమీషనర్ ఛాంబర్‌లో రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ విభాగాలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ వార్డు సచివాలయ అడ్మిన్, ప్లానింగ్, రెవెన్యూ సెక్రటరీలను సమన్వయపరిచి రీసర్వే పనులు పూర్తిచేయాలని సూచించారు. నగర వ్యాప్తంగా ఉన్న అన్ని అసెస్మెంట్ నెంబర్లను అడ్మిన్ సెక్రటరీలతో ఫీల్డ్ వెరిఫికేషన్ చేయించి వారి లాగిన్‌ల ద్వారా సిడిఎంఏ పోర్టల్లోఅప్లోడ్ చేయించాలన్నారు. అవసరమైన ప్లానింగ్ అందించడంలో వార్డు ప్లానింగ్ సెక్రటరీలు, వార్డు రెవెన్యూ సెక్రటరీలు, అడ్మిన్ కార్యదర్శులకు సహకరించేలా పర్యవేక్షించాలని కమీషనర్ తెలిపారు. నిర్ధేశించిన గడువులోగా రీసర్వేపనులు పూర్తిచేసి సమగ్ర సమాచారాన్ని ఆన్‌లైన్‌లో పొందుపరచాలన్నారు. ప్రతి భవనం పన్ను పరిధిలోకి. నెల్లూరు కార్పోరేషన్ పరిధిలోని ప్రతి భవనాన్ని పన్ను పరిధిలోకి తీసు కొచ్చి, డిమాండ్ నోటీసులు జారీ చేయాలని కమీషనర్ ఆదేశించారు. క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న పారిశుధ్య నిర్వహణ పనుల యూజర్ చార్జీల వసూళ్ళపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పన్ను వసూళ్ళలో సచివాలయ అడ్మిన్ కార్యదర్శులకు వారాంతపు లక్షా ్యలను నిర్ధేశించాలని, లక్ష్యాలు పూర్తి చేయనివారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలనిసూచించారు. రెవెన్యూ అధికారులంతా కార్పొరేషన్ ఆదాయం పెంచేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమీషనర్ చెన్నుడు, తహాశీల్దార్, డిప్యూటీ తహాశీల్దార్‌లు, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

## కమనీయం శివపార్వతుల కాళ్యాణం



**జలదంకి, ఫిబ్రవరి20, ప్రభాతవార్త:** శివరాత్రి ఉత్సవాలలో భాగంగ మూడవరోజైన సోమవారం శివ పార్వతుల కళ్యాణమహోత్సం కమనీయంగా సాగింది. స్తానిక ఆలయ ప్రాంగణంలో శ్రీగంగాపార్వతి సమేత జానకీ రామలింగేశ్వర స్వామివార్లను వేదికపైవుంచి ఆలయ ప్రధాన అర్చకులు కుందుర్తి సతీష్‌శర్మ వారిబృందయజ్ఞోపవీతరణ పర్వాలు నిర్వహించిన అర్చకులు జీలకర్ర, బెల్లం, కన్యాదానతంతు వంటి కార్యక్రమాలు సాంప్రదాయబద్దంగ జరిపారు. పండితులు నిర్ణయించిన సుముహూర్తంలో అమ్మవారిమెడలో పరమేశ్వరుడు మాంగల్యధారణ చేశారు. స్వామి అమ్మవార్ల శిరస్సులపై ముత్యాల తలంబ్రాలను అర్చకుల వేదోక్త పఠనాల నడుమ అలంకరింపజేసి ఆద్యాత్మికఘట్టాలు భక్తుల జయజయ ద్వానాల నడుమ వైభవంగ కొనసాగాయి. ఈమహోత్సవాన్ని తిలకించిన భక్తులు పులకించిపోయారు. ఉభయకర్తలుగ పువ్వాడ వెంకటరమణయ్య దంపతులు వ్యవహరించారు. మేళ, తాళాలనడుమ వారిని వారి కుటుంభసభ్యులను సాంప్రదాయ బద్దంగ శివాలయ వేదిక వద్దకు తోడుకొనివచ్చి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు నిర్వాకులు. అంతకుముందు మండల వై.సి.పి కన్వీనర్ చేవూరి జనార్దనరెడ్డి, సులోచనమ్మ దంపతులు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రా లు, మంగళసూత్రాలు స్వామివారికి సమర్పించారు. ఆదంపతులను గ్రామంలో ఊరేగింపుగ ఆలయానికి పూర్ణకుంభ స్వాగతంలో ఆలయ మర్యాదలతో తీసుకువచ్చినవైనం ఆహ్లాదకర వాతావరణంలో సాగింది. ఈసందర్భంగ జనార్దనరెడ్డి వారి సతీమణి స్వామి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేకపూజలు చేశారు. పరమశివుడి అనుగ్రహంతో ప్రజలందరు సుఖసంతోషాలతో క్షేమంగా వుండాలని వారు ఆకాంక్షించారు. ఈఉత్సవాలలో ఎక్కడా ఎలాంటి వెలితి లేకుండా మండల సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ ప్రత్యేక పర్యవేక్షణలో దిగ్విజయంగా నిర్వహించిన తీరు అందరి ప్రశంశలందుకుంది. కళ్యాణ మహోత్సవానికి మండలంలోని ప్రముఖులు, అదికారులు, అనదికారులను ఆహ్వానించి ఆమె తన ప్రత్యేకతను చాటుకుంది. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు పాలవల్లి మాలకొండారెడ్డి, సొసైటి అధ్యక్షుడు రవిరెడ్డి, వై.సి.పినేతలు గందు వెంకారెడ్డి, పులిమి బాబుల్‌రెడ్డి, డాకా గోపాల్‌రెడ్డి, అన్నారెడ్డి చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఉత్సవకమిటి చైర్మన్ వాకా శ్రీనివాసులరెడ్డి అన్నింటముందుండి ఉత్సవాలను సక్సస్‌గావించారు.

**కన్నులపండుగగా తెప్పోత్సవం...** ఈసందర్బంగ రాత్రివేళ చేపట్టిన తెప్పోత్సవం కన్నుల పండుగగా సాగింది .స్వామి అమ్మవార్లు స్తానిక తూర్పుదొరువు జలాలలో విహరించినవైనం చూచి తరించా ల్సిం దే. బాణా సంచాపేలుళ్ళ, మేళ తాళాలు మిరిమెట్లు గొలిపే విద్యుత్ కాంతులతో ఆపరమశివుడు అమ్మవార్ల అలంకరణ అబ్బురపరచింది. ఈఉత్సవాన్ని తిలకించేందుకు గ్రామప్రజలే కాక మండలంలోని పలుగ్రామాల వారు తరలివిచ్చిచూచి తరించారు. గ్రామంలో ఆద్యాత్మికశోభ సంతరించుకుంది. సాంస్కృతికి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

## మద్యం మత్తులో వ్యక్తిపై కత్తితో దాడి

**వెంకటాచలం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** మద్యం మత్తులో వ్యక్తిపై కత్తితో దాడి చేసి గాయపరచిన సంఘటన కాకుటూరు గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల మేరకు.. కాకుటూరు గ్రామానికి చెందిన దడిక మహేష్ చేపల కొనుగోలు నిమిత్తం అనికేపల్లి గ్రామంలోని కాశీనగర్ వద్దకు వెళ్లాడు. తనను అదే గ్రామానికి చెందిన పచ్చబట్ల సాయి కుమార్ బైక్‌పై కాశీనగర్ వద్దకు వెళ్లి మహేష్‌పై దాడికి ప్రయత్నించారు. చుట్టుపక్కల వారు అడ్డుకుని సర్ది చెప్పడంతో మహేష్ నేరుగా గ్రామానికి వచ్చేశాడు. అంతటితో ఆగకుండా సాయికుమార్ మళ్లీ గ్రామానికి వచ్చిన మహేష్‌పైకి వెళ్లి తన బైక్‌లో ఉన్న కత్తితో మహేష్ చేయిపై నరికాడు. దీంతో మహేష్‌కు తీవ్ర రక్తగాయాలవడంతో భార్య, బంధువులు చికిత్సనిమిత్తం నెల్లూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మహేష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ప్రశాంతంగా ఉండే గ్రామం కాకుటూరులో కత్తులతో దాడులు జరగడంతో పలువురు గ్రామస్థులు సాయికుమార్‌ను కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కన్వీనర్లు, గృహసారథులు సమన్వయంతో పని చేయాలి



**వెంకటాచలం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అభివృద్ధి అమలు చేయడంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిరస్థాయిగా నిలిచారని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. గృహసారథులు, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు, మండల కన్వీనర్లు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. వెంకటాచలంలోని చెముడుగుంట వద్ద ఉన్న శ్రీఫ్స్ కళ్యాణ మండపంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు ప్రజలు నమ్మే స్థితిలో లేరని, ప్రజలందరూ వైసీపీకి మద్ధతుగా ఉన్నారని, ఆంధ్ర రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో సుదీర్ఘంగా ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి నిలిచిపోతారని మంత్రి కాకాణి తెలిపారు. మా నమ్మకం జగన్ నువ్వే కార్యక్రమంలో వలంటీర్లు, కన్వీనర్లు, గృహసారథులు కలిసి ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వంలో ఎంత మేర అభివృద్ధి జరిగింది, ప్రస్తుత ప్రభుత్వంలో ఎంత మేర అభివృద్ధి చెందింది అనే విషయాలు ప్రతి గడపకు వెళ్లి ప్రజలకు వివరించి చైతన్యపరచాలన్నారు. రాబోయే రోజుల్లో వైఎస్‌ఆర్ పార్టీ గెలుపుకు ఇప్పటి నుంచే కన్వీనర్లు, గృహసారథులు సారథ్యం వహించాలని, ఆ దిశగా పని చేయాలని దిశానిర్దేశం చేశారు. గతంలో ఏ పథకం అభివృద్ధి కావాలన్నా జన్మభూమి కమిటీల పేరుతో కేవలం టీడీపీ వారికే అందాయన్నారు. ఇప్పుడు రాజకీయాలకతీతంగా, పార్టీలకతీతంగా, కులాల కతీతంగా నేరుగా సచివాలయం ద్వారా, వలంటీరు వ్యవస్థ ద్వారా ప్రజల ముంగిటకే పథకాలు తీసుకెళుతున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరు రాబోయే రోజుల్లో ప్రజలకు కావలసిన సమస్యలను పరిష్కరించి పార్టీ అభివృద్ధికి, గెలుపుకు పని చేయాలన్నారు. పార్టీలో కష్టపడ్డ వారికి ఎప్పుడు గుర్తింపు ఉంటుందని, జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో ప్రతి కార్యకర్తకు జగన్మోహన్‌రెడ్డి పార్టీ బీమాను ఏర్పాటు చేశారన్నారు. ప్రమాదం సమయంలో బీమా వర్తించేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకురాలు కోడూరు కల్పలత, ఎంపీపీ మందా కవిత, ఉప ఎంపీపీ కనుపూరు కోదండరామిరెడ్డి, జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి మందల వెంకటశేషయ్య, వేమారెడ్డి రఘు నందన్‌రెడ్డి, వెంకటాచలం మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ నుంచి కోటంరెడ్డి ప్రజా ఆశీస్సుల యాత్ర



**నెల్లూరు కార్పోరేషన్, ఫిబ్రవరి20, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రజా ఆశీస్సుల యాత్రకు శ్రీకారం చుట్టారు. 141 రోజుల పాటు ప్రజల్లో మమేకమై ఇంటింటికి తిరిగేందుకు ప్రణాళిక రూపొందించారు. ఈ సుధీర్ఘ యాత్రకు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టడం విశేషం. ఇటీవల అధికార పార్టీకి దూరంగా జరిగిన తర్వాత ప్రజల్లో మరింత బలపడటమే లక్ష్యంగా ఏప్రిల్ నుంచి ప్రజా ఆశీస్సుల యాత్రను ఆయన ప్రారంభించను న్నారు. ఈ మేరకు నెల్లూరు ఎమ్మెల్యేకార్యాలయంలో ముఖ్య నేతలు, కార్యకర్తలతో ఆయన సమావేశమైయ్యారు. యాత్రకు సంబంధించి పలు అంశాలనుఆయన వారి వద్ద ప్రస్తావించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. సుధీర్ఘంగా 141రోజుల పాటు యాత్రనుకొనసాగించేలా ఆయన ప్రణాళిక రచించారు. నెల్లూరు రూరల్ పరిధిలోని అర్బన్ ప్రాంతాలతోపాటు గ్రామీణ పాంతాల్లో కూడా ఈ యాత్ర కొనసాగనున్నది. అధికారపార్టీతో విడిపోయిన తరా ్వత వేరొక పార్టీలోకి వెళ్లేందుకు సంసిద్ధత అవుతున్న తరుణంలో నియోజకవర్గంలోని ప్రజల్లో తన పట్టును నిలుపుకునేందుకు ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. మూడు నెలలపాటు ఇంటింటికి తిరిగి అందరినీ కలవనున్నారు. వారితో మమేకమై వారి వద్దేభోజనం చేసి అక్కడే బసచేయనున్నారు. దీనికి సంబంధించిన షెడ్యూల్‌ను వేగవంతంగా రెడీ చేస్తున్నారు. అంతకుముందే ఈ నెల 25న ప్రజా సమస్యలపై నియోజకవర్గంలో ఆందోళన కార్యక్రమం చేపడుతున్నారు. తదనంతరంమార్చిలో శ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి జాతర కార్యక్రమం ముగిసిన వెంటనే ప్రజా ఆశీస్సుల యాత్ర చేయడానికి ఆయన నిర్ణయం తీసుకున్నారు. నెల్లూరు రూరల్ పరిధిలోని 25వ డివిజన్ నుంచి ఈ యాత్రను ప్రారంభించేందుకు సిద్ధమైయ్యారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో నిలబడి తన సత్తాను నిలుపుకునేందుకు ఆయన దీర్ఘకాలిక ప్రణాళికను దృష్టిలో ఉంచుకుని ఈ యాత్ర చేపట్టేందుకు తన అనుచరుల వద్ద ప్రస్తావించడం జరిగింది. ప్రజలఆశీస్సుల కోసం కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అడుగులు వేస్తున్నారు.

## ఘనంగా ముగిసిన 98 వగ్రిగ్స్ టోర్నమెంట్



**ఇందుకూరుపేట ఫిబ్రవరి 20 ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలంలోని నరసాపురం జిల్లా పరిషత్ హైస్కూల్ నందు సోమవారం నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆద్వర్యంలో యువనేత దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి సహకారంతో 98 వ గ్రిగ్స్ టోర్నమెంట్ ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి కోవూరు నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు హాజరై విజేతలకు మెడల్స్ అందజేసి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతు క్రీడలతో యువత మానసిక ఉల్లాసంతోపాటు శారీరక దృడత్వం పొందుతారని అన్నారు. కళ్యాణ్‌రెడ్డి నియోజకర్గ స్ధాయిలో నిర్వహించే గ్రిగ్స్ పోటీలను రాష్ట్రస్ధాయిని తలపించే లా నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. డిఎల్‌డిఎ గొల్లపల్లి విజయ్‌కుమార్ మాట్లాడుతు కళ్యాణ్‌రెడ్డి ఏ కార్యక్రమం తలపెట్టిన ఆడంబరంగా నిర్వహించడం ఆయనకే సాటి అని కొనియాడారు. రాబోయే రోజులలో నియోజకవర్గం నుండి క్రీడలు రాష్ట్రస్ధాయిలో తమ సత్తాను చాటాలన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులు, ఉపాధ్యాయులు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతు ఆయన చిత్రపటాన్ని బహుకరించి ఘనంగా సన్మానించారు. క్రీడాకారులకు కళ్యాణ్‌రెడ్డి చేతుల మీదుగా వెయ్యికి పైగా ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ చైర్మెన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి, డిసిఎంఎస్ చైర్మెన్ వీరిచలపతి, మావూలూరు శ్రీనివాసులురెడ్డి, యర్రం రెడ్డి గోవర్ధన్‌రెడ్డి, గునపాటి సురేష్‌రెడ్డి, జడ్పివైస్ చైర్మెన్ శ్రీహరికోట జయలక్ష్మీ, ఉడతా వెంకట శేషయ్య, దేవిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, బందిల వెంకటరమణయ్య, ముంగర వెంకటేశ్వర్లు, దువ్వూరు మధుసూదన్‌రెడ్డి, నర్సాపురం ప్రధానోపాద్యాయులు నాగేశ్వరరావు, ఝాన్సీలత, పల్లవి, ముజీర్, వివిధ పాఠశాలల పీడిలు, పిఇటిలు, ప్రధానోపాధ్యాయులు, క్రీడాకారులు, విద్యార్ధులు పాల్గొన్నారు.

## వైభవంగా మూలస్థానేశ్వరస్వామి రథోత్సవం

















## జిఎంకె ట్రస్టు ద్వారా పాఠశాలకు నగదు వితరణ



**ఉదయగిరి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** ఉదయగిరి మండలం గండిపాళెం గ్రామంలోని గుంటుపల్లి కొండయ్య చౌదరి సుబ్బమ్మ జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు పురోగామి కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహారం అందించేందుకు ప్రతి సంవత్సం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా 15 వేల రూపాయాలు అందచేయడం జరిగింది. గండిపాళెం గ్రామానికి చెందిన జి.ఎం.కె చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ గుంటుపల్లి మాలకొండయ్య తన ప్రతినిధులు జి.ఎం.కె చారిటుబల్ ట్రస్టు సభ్యులు బి. వెంకటేశ్వర్లు,ఎస్‌కె గఫూర్ రాపల్లి శ్రీను ద్వారా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మావూలూరు వెంకటేశ్వర్లుకి నగదు అందజేశారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతు పాఠశాలకు ఏ అవసరం వచ్చిన జిఎంకె ట్రస్టు అధినేత మాలకొండయ్య దృష్టికి తీసుకొని వెళితే అందుకు తగిన సహాయసహాకారాలు అందిస్తారని తెలియజేశారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయనిలు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆధార్ అనుసంధానం మరింత వేగవంతం కావాలి



**కోవూరు,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు చేసే కూలీలకు సంబంధించి జాబ్ కార్డుతో ఆధార్ అనుసంధానం ప్రక్రియ మరింత వేగవంతం కావాలని ఎంపీడీవో శ్రీహరి పేర్కొన్నారు. కోవూరులోని డ్వామా కార్యాలయంలో సోమవారం ఆయన దీనికి సంబంధించి కంప్యూటర్‌లో వివరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు మండలంలో మొత్తం ఈ పథకం కింద 6036 మంది జాబ్ కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. మొత్తం ఈ జాబ్ కార్డులు పొందిన కుటుంబాల్లో 8063 మంది సభ్యులు ఉన్నారన్నారు. సోమవారం నాటికి 7863 మందికి సంబంధించి జాబ్ కార్డులకు ఆధార్ అనుసంధానం ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందన్నారు. మిగిలినవి యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని డ్వామా ఏపీవో సుబ్బారావుకు సూచనలు జారీ చేశారు.

## సదరంలో 15 మందికి పరీక్షలు



**కోవూరు,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో శారీరక వికలాంగులకు సంబంధించి సదరంలో 15 మందికి వికలాంగత్వ పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఫిజియోథెరపిస్ట్ కిషోర్ తెలిపారు. మొత్తం వారి వివరాలు నిశితంగా పరిశీలించి ఆన్‌లైన్‌లో వాటిని పొందుపరచడం జరుగుతుందన్నారు. సదరంకు పరీక్షల నిమిత్తం వచ్చే వారు తప్పనిసరిగా వారి దగ్గర ఉన్న పాత రికార్డులను తీసుకురావాలని సూచించారు.

## వైఎస్ఆర్ భీమా అందజేత



**కోవూరు ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** కోవూరు మండలం పడుగుపాడు ప్రాంతానికి చెందిన ఎల్ అప్పాయమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వైఎస్ఆర్ భీమాకు సంబంధించి నామినిగా ఆమె కుమారుడు నారాయణ పేరు ఉండడంతో భీమా తక్షణ సహాయం కింద సోమవారం పడుగుపాడు సర్పంచ్ లక్ష్మీనారాయణ చేతులు మీదుగా 10 వేల రూపాయాలను వారికి అందజేశారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కృష్ణమూర్తి,సచివాలయ ఉద్యోగులున్నారు.

## 15 కోట్ల మేర పనులకు ప్రతిపాదనలు



**కోవూరు,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** కోవూరు ఆర్‌అండ్‌బీ సబ్‌డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి సూచనల మేరకు 15 కోట్ల మేర పనులకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని ఆర్‌అండ్‌బీ డీఈ హనుమంతరావు తెలిపారు. కోవూరులోని కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ కోవూరు ప్రధాన రహదారి కోసం 8 కోట్ల మేర ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. అదేవిధంగా సబ్‌డివిజన్ పరిధిలో స్పెషల్ రిపేర్స్ కింద 108 లక్షలు బుచ్చి-జొన్నవాడ రోడ్డుకు 2.20 కోట్లు, బుచ్చి-ఊటుకూరు రోడ్డుకు 3 కోట్లు ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఇనమడుగు సెంటర్‌లో రోడునడ పూర్తిగా ధ్వంసమైందని, ఆ ప్రాంతంలో మరమ్మతులు చేపట్టేలా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు,ఫిబ్రవరి 20ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ పార్వతి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో సోమవారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు వ్వినాథం సుబ్బరామయ్య అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో చేపట్టారు. అనంతరం స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తగా నరమాల వంశీ కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బి. సురేష్, ధర్మకర్తలు పి. మోహన్, ఏ. హనుమారెడ్డి, రుత్వికులు సుబ్బయ్య స్వామి, మురళీ స్వామి, భక్తులు ఉన్నారు.

## నందమూరి తారకరత్న మృతికి రాపూరులో దేశం నేతలు

**రాపూరు, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు మనుమడు,ప్రముఖ సినీ నటుడు నందమూరితారకరత్న మృతికి సోమవారం రాపూరులో తెలుగుదేశం పార్టీ పట్టణ ఆధ్యక్షుడు,తిరుపతి పార్లమెంట్ ముస్లీం మైనారిటీ ఉపాధ్యక్షుడుషేక్ ముక్తియార్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. వెంకటగిరి మాజీ ఏమ్మేల్యే కురుగోండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు ఈ సంతాప సబను నిర్వహించారు.ఈ సందర్బంగా తారక రత్న చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సినియర్ నాయకులుటిడిపి పట్టణ ఉపాధ్యక్షుడు గజరా వేణుగోపాల్, సంకల పాపయ్య, షేక్ గౌస్ మోహిద్దీన్,సయ్యద్ మహబూబ్ భాషా, మండల మైనారిటీఆధ్యక్షులు గౌష్ బాషా, సిహెచ్ మహేష్, కె.బాలయ్య, ఎస్.కె ఆప్రోజ్, ఎస్‌కె.రసూల్,మహిళా నాయకురాలు జ్యోతి, పి.ఖలీల్, శ్రీపురం రాజా,సుదర్శన్ రాజు,అల్లం రాఘవయ్య,పటాల పాపయ్య, పరంధామి రెడ్డి, మాదమాల నరసింహా రెడ్డి, కృష్ణయ్య, హరి, పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## తారకరత్నకు నివాళులర్పించిన ధర్మవరం



**నెల్లూరు ఫిబ్రవరి 20, ప్రభాతవార్త-వైద్యం:** సినీనటుడు నందమూరి తారకరత్న చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ అధ్యక్షుడు ధర్మవరం.సుబ్బారావు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సోమవారం నగరంలోని 47వ డివిజను గుప్తా పార్కు సెంటర్‌లో మాజీ కౌన్సిలర్ ధర్మవరం.సుజాతరావు, టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో తారకరత్నకు నివాళి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరితో స్నేహభావంతో మెలిగే తారకరత్న మృతి టీడీపీకి, అభిమానులకు తీరని లోటన్నారు. పిన్న వయస్సులోనే 23వ చిత్రాల్లో నటించిన తారక్ ఇలా అర్థాంతరంగా మరణించడం బాధాకరమన్నారు. తారకరత్నకు బాలకృష్ణతో అనుబంధం మరువలేనిదని కొనియాడారు. తారకరత్న ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబసభ్యులకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ నివాళిలో నాయకులు డాక్టర్ గణేష్‌కుమార్, కేసి.భాస్కర్, జి.దేవమ్మ, వజ్రావతమ్మ, సరోజనమ్మ, శారదమ్మ, ఈస్వరీభాయి, విజయ, రమణమ్మ, ఎనికిపాటి.చెంగయ్య, వీరమల్లుచంద్ర, సీమకుర్తి.వెంకటేశ్వర్లు, మొహీన్, ఎ.చంద్రశేఖర్, సిద్ధకళాచారి, పెళ్లూరు.రమేష్, బి.చంద్ర, షేక్.బాబు, కె.రాజ, చిన్నబ్బాయి, పి.రాజ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్యసమావేశం

**వరికుంటపాడు,ఫిబ్రవరి20,ప్రభాతవార్త:** వరికుంటపాడు మండలపరిషత్ సర్వసభ్యసమావేశం ఎం.పి.పి గవదకట్ల వెంకటలక్ష్మమ్మ ఆద్యక్షతన మంగళవారం ఉదయం 10.30గంటలకు మండలపరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎం.పి.డి.ఒ విజయభాస్కర్‌రావు తెలిపారు.ఈసమావేశానికి ఎం.పి.టి.సి సభ్యులు,జట్.పి.టి.సి సభ్యుడు,సర్పంచ్‌లు పాల్గొనాలని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగ హాజరుకావాలని తెలిపారు.

## వేలంలో వై.సి.పి వర్గాల రసాబాస

**వరికుంటపాడు,ఫిబ్రవరి20,ప్రభాతవార్త:** మండలంలోని వేంపాడు గ్రామానికి చెందిన సర్వేనంబర్ 254లో వున్నటువంటి ఊట చెరువులో చిల్లకర్ర,కంపచెట్లు కొట్టుకునేందుకు పంచాయతి కార్యదర్శి శ్రీనివాసుల ఆద్వర్య ంలో సచివాలయంలో వేలంపాట నిర్వహి స్తుండగ ఆగ్రామానిక చెందిన వై.సి.పిలోని రెండువర్గాలుఅక్కడికి చేరుకొని ఒకరిపై ఒకరు విమర్శించుకున్నారు.ప్రభుత్వం మద్దతుధర 38వేలుగ నిర్వహించి వేలం నిర్వహి ంచేందుకు అదికారులు ముందుకురావడంతోఅదికార పార్టీకి చెందిన వర్గీయులు ఐదెకరాలలో చెట్లను నరికేందుకు ఇరిగేషన్ అదికారులు అనుమతులు ఇచ్చినట్లు పత్రాలు చూపించడం,మరొక వర్గంవారు 62 ఎకరాలు విస్తీర్ణం కలిగిన చెరువులో కేవలం ఐదెకరాలకు మాత్రమే అనుమతులు ఎలాఇచ్చారంటు నిలదీశాలు.పూర్తిస్తాయి విస్తీర్ణంలో వేలం నిర్వహించాలని లేదంటే వప్పుకోమంటు ప్రశ్నించారు.దీంతో రెండు వర్గాలమద్య మాటామాట పెరిగి తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది.ఎంతసేపటికి వివాదం సద్దుమణగక పోవడంతో పంచాయతీ కార్యదర్శి ఉన్నతాదికారుల సూచనలమేరకు వాయిదావేసినట్లు ప్రకటించారు.ఈకార్యక్రమంలో ఈవోఆర్‌డి సురేష్‌బాబు,డి.డి.ఒ శివకుమార్ తదితులు పాల్గొన్నారు.

## యు.టి.ఎఫ్ పాకెట్‌బుక్ ఆవిష్కరణ



**వరికుంటపాడు,ఫిబ్రవరి20,ప్రభాతవార్త:** యు.టి.ఎఫ్ వరికుంటపాడు మండలశాఖకు సంబందించి పాకెట్‌బుక్‌ను ఎం.ఇ.ఒ షావుద్దీన్ ఆవిష్కరించారు.ఈసందర్బంగా యూనియన్ నేతలు ఉపాద్యాయ సమస్యలను ఎం.ఇ.ఒకు వివరించి పరిష్కరించాలని కోరారు.ఈకార్యక్రమంలో యు.టి.ఎఫ్ మండల అద్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్.వి నారాయణ,వి.వి సుబ్రమణ్యం,జిల్లా భాద్యులు రావెళ్ళ నాగార్జున,షేక్ కరిముల్లా,డి.వెంకటేశ్వరరావు,కాంతారావు,తదితరులు పాల్గొన్నారు.

## కల్మషం లేని వ్యక్తి తారక్




**నెల్లూరు ఫిబ్రవరి 20, ప్రభాతవార్త-వైద్యం :** సినీ నటుడు, టీడీపీ నాయకుడు, దివంగత నందమూరి.తారకరామారావు మనవడు, కల్మషం అనేది లేని ఎంతో మంచి మనస్సున మనిషి తారకరత్న అని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్ కొనియాడారు. సోమవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో తారకరత్న చిత్రపటానికి అబ్దుల్‌అజీజ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగతంగా తారకరత్నతో నాకు మంచి సంబంధాలు ఉన్నాయన్నారు. సంక్రాంతికి తన ఇంటికి భోజనానికి వస్తానని చెప్పారని అబ్దుల్ గుర్తు చేసుకున్నారు. 2019 ఎన్నికల్లో రూరల్ నియోజకవర్గంలో తన గెలుపుకోసం ప్రచారం చేశారన్నారు. ఆయన ఎన్టీఆర్ మనవడిగా ఎప్పుడూ ప్రవర్తించలేదన్నారు. అన్న అన్న అంటూ ఆప్యాయంగా పలకరించేవారన్నారు. ఆయన భార్యాబిడ్డల్ని చూస్తూంటే మనస్సు తరుక్కుపోతోందన్నారు. ఆయన కుటుంబానికి తాను ఎప్పుడూ రుణపడి ఉంటానని అబ్దుల్‌అజీజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జన్ని.రమణయ్య, సాభిర్‌ఖాన్, ఊరందూరు.సురేంద్రబాబు, పూడి.ఆనంద్‌బాబు, పెంచలనాయుడు, మొయినుద్దీన్, కప్పిర.శ్రీనివాసులు, పనబాక.భూలక్ష్మి, కొమారి.విజయమ్మ, శ్రీదేవి, సుశీలమ్మ, కప్పిర.రేవతి, ఆషిక్, సుబ్రమణ్యం, వెంకటశేషు, వి.భాస్కర్, ఎస్.భాస్కర్, నారా.శ్రీనివాసులునాయుడు, చోటు, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా చంద్రమండల వాహన సేవ గ్రామోత్సవం



కావలి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త కావలి పాతవూరులో వేంచేసి వున్న శ్రీ దుర్గాభ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి (కావలి శివాలయం) ఆలయంలో కుంభమాస తిరునాళ్ళలో భాగంగా సోమవారం రాత్రి చంద్రమండల వాహన సేవ గ్రామోత్సవం పట్టణ పురవీధులలో వైభవంగా జరిగింది. మేళతాళాలు, బాణా సంచా శబ్దాల మధ్య గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ఈ గ్రామోత్సవాన్ని భక్తులు దర్శించుకున్నారు. వివిధ రకాల పూల గజమాలలతో అలంకరించిన స్వామి వారిని భక్తులు దర్శించుకొని హారతులు ఇచ్చారు. ఆలయ అనువంశిక అర్చకులు ఎ.ఆర్.శశిధర్‌గురుకుల్ గ్రామోత్సవంలో భక్తులు పాల్గొని దర్శించుకునేలా సౌకర్యాలు కల్పించారు.

## శ్రీ సాయి కోఆపరేటివ్ జూనియర్ కళాశాలలో ఘనంగా ఫేర్‌వెల్



**కావలి రూరల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** కావలి పట్టణ కోఆపరేటివ్ కాలనీలోని శ్రీ సాయి కోఆపరేటివ్ జూనియర్ కళాశాలలో కళాశాల కరస్పాండెంట్ గోసల గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా ఫేర్‌వెల్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా డాక్టర్ పి.వెంకట్రావు, డాక్టర్ చెన్నుప్రసాద్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి బంగారు బాటలు వేసుకోవాలన్నారు. కన్నతల్లిదండ్రులకు, కళాశాలకు, అధ్యాపకులకు మంచిపేరు తీసుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం కళాశాల యాజమాన్యం ముఖ్యఅతిధులకు పూలబొకెలు అందజేసి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వైభవంగా పారువేట

**చేజర్ల ,ఫిబ్రవరి20ప్రభాతవార్త:** చేజర్ల మండలం కోటితీర్థంలో వేంచేసియున్న కోటేశ్వరస్వామి సమేత కామాక్షితాయి అమ్మవారి వసంతోత్సవం ఘనంగా జరిగింది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఈనెల 16నుంచి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆదివారం కళ్యాణమహోత్సవం నిర్వహించారు. సోమవారం వసంతోత్సవం, పారువేట , అలకలకొలువు, ధ్వజారోహణం కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ పాలకమండలి చైర్మెన్ గోతం మాధవి, కమిటీ సభ్యులుకార్యక్రమాలను పర్యవేక్షించారు. ఈఆలయం చోళుల కాలంలో నిర్మించింది కావడంతో శివరాత్రి ఉత్సవాలకు జిల్లాలోనే ఓ ప్రత్యేకత ఉంది. వసంతోత్సవం అనంతరం స్వామి-అమ్మవార్లను గ్రామోత్సవం నిర్వహించారు. భాజాభజంత్రీలు, తప్పెట్లు, బాణాసంచా మోతల మధ్య గ్రామస్తులంతా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ స్వామివారి వసంతోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ పూజారి సుదర్శనశర్మ కార్యక్రమాలను నిర్వహించారు.

## ఇతర రాష్ట్రషాల మద్యం సీసాలు స్వాదీనం



**కందుకూరు,ఫి బ్రవరి20,ప్రభాతవార్త:** కందుకూరు పట్టణంలో అక్రమంగా ఇతర రాష్ట్రాల నుంచి తీసుకునివచ్చి అధిక ధరలకు విక్రయిస్తున్న వ్యక్తులను ఎక్సైజ్ అధికారులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుండి మద్యం సీసాలను స్వాదీనపురుచుకున్నారు.పట్టణంలోని గుర్రంవారిపాలెంకు చెందిన పల్లెపు మాల్యాద్రి అనే వ్యక్తి పాండిచేరీ నుండి అక్రమంగా మద్యం తీసుకుని వచ్చి ఇక్కడ విక్రయిస్తున్నారు.సమాచారం అందుకున్న ఎక్సైజ్ సిఐ డి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్సై డి.మౌలాలి తన సిబ్బందితో కలిసి ఆ ప్రాంతానికి వెళ్లారు.అమ్ముతున్న వ్యక్తిని పట్టుకున్నారు.ఆయనవద్ద నుండి 55మద్యం సీసాలను స్వాదీనపురుచుకున్నారు.50వేలకు పైగా వీటి ధర ఉంటుందని ఎక్సైజ్ పోలీసులు తెలిపారు.సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

## ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్సీ అభ్యర్థి మురళీధర్

**రాపూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి మేరిగ మురళీధర్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తాడేపల్లి గూడెంలోఓని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో కలిసి పూల బోకే అందించి అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. తనకు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా అవకాశం కల్పించారని తమకు విధేయుడై ఉంటానని, తన మీద పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని మురళీ ముఖ్యమంత్రికి చెప్పినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా మీ ఆశీర్వాదంతో తాను ఈ నెల 22వ తేదీ నామినేషన్ వేస్తున్నానని మురళీధర్, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి చెప్పినట్లు సమాచారం.

## రెడ్ క్రాస్ ఆద్వర్యంలో క్విజ్ పోటీలు



**కలువాయి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కలువాయి సబ్ బ్రాంచ్ చైర్మన్ జి.పెంచలపుల్లయ్య ఆద్వర్యంలో మండలస్థాయి క్విజ్‌పోటీలను సోమవారం నిర్వహించారు .ప్రాథమిక తరగతులు 1 నుండి 5 వరకు నిర్వహించిన క్విజ్ పోటీలలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కలువాయి వెస్టు ప్రథమస్థానంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హరిజనవాడ ద్వితీయస్థానంలో అదే విధంగా తిరుమలపాడు కొత్తూరు తృతీయస్థానంలో నిలిచాయి.ప్రాథమికోన్నత పాఠశాలకు మండల స్థాయిలో నిర్వహించినవ్రాత పరీక్షలలో ప్రథమ,ద్వితీయ స్థానాలను ఎంపియుపిఎస్ పెన్నబద్వేలు గెలుచుకోగా చీపినాపి, కలువాయి హైస్కూల్ తృతీయస్థానంలో నిలిచారు.గుణాత్మక విద్యలో భాగంగా నిర్వహించిన క్విజ్‌పోటీలలో అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. గెలుపొందిన విజేతలకు సబ్‌బ్రాంచ్ వైస్ చైర్మన్ కామిశెట్టి వెంకటేశ్వర్లు బహుమతులు ప్రధానం చేశారు.ఈకార్యక్రమంలో ఎంఇఒ బాలకృష్ణారెడ్డి, బి.వి.ఎన్‌ఆర్ జడ్‌పిహైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎస్ జనార్ధన్‌రెడ్డి, డి.కృష్ణా, వీరేంద్ర, రత్నయ్య, దయాకర్, పి వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హనుమంతసేవ ఉత్సవంలో శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి



**బుచ్చి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం రామకృష్ణానగర్‌లోని శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం హనుమంతసేవ ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి వారు హనుమంతసేవ ఉత్సవంలో భక్తులకు దర్శనమివ్వగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా సత్యవోలు బుజ్జమ్మ-కుటుంబసభ్యులు వ్యవహారించారు.

## కలువాయమ్మ ఆలయంలో అమావస్యపూజలు



**కలువాయి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** మండలకేంద్రమైన కలువాయి గ్రామ దేవత శ్రీకలువాయమ్మ అమ్మవారి ఆలయం నందు సోమవారం అమావస్యపూజలను ఆలయ నిర్వాహకులు పూజార్లు నిర్వహించారు.గ్రామ సుభిక్షం కొరకు సర్వరోగ సర్వదోష నివారణార్ధం ప్రతి అమావస్యనాడు ఆలయం నందు దేవిమూల మంత్రహోమాలను నిర్వహించడంలో భాగంగా ఉదయం గణపతి నవగ్రహ,మృత్యుంజయ మూల మంత్ర హోమాలతోపాటు గౌరి దేవి మూల మంత్ర హోమం ను నిర్వహించారు. ఈక్యార్యక్రమానికి ఉభయకర్తలుగా పెసల వేణుగోపాల్,రాధా,దంపతులు వారి కుటుంబసభ్యులు వ్యవహారించారు.

## టెక్ మహేంద్రకు 63 మంది విద్యార్థులు ఎంపిక



**కావలి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** కావలి పట్టణ ఎంఎస్‌ఆర్ డిగ్రీ కళాశాలలో సోమవారం బహుళజాతి సాఫ్ట్‌వేర్ కంపెనీ టెక్‌మహేంద్ర ఆధ్వర్యంలో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ నిర్వహించారు. ఈ ప్లేస్‌మెంట్స్‌లో 63 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. వివిధ కళాశాలల నుండి దాదాపు 450 మంది విద్యార్థులు ఈ ఎంపికల్లో పాల్గొన్నారు. గ్రూప్ డిస్కర్షన్, హెచ్‌ఆర్ రౌండ్లు నిర్వహించిన తర్వాత 63 మంది విద్యార్థుల్ని కంపెనీ ప్రతినిధులు ఎంపిక చేశారు. 55 మంది ఎంఎస్‌ఆర్ కళాశాల విద్యార్థులు ఎంపిక కాగా, 8 మంది ఇతర కాలేజిల విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులకు వెంటనే నియామక పత్రాలు అందజేశారు. ప్రస్తుతం డిగ్రీ చదువుతున్న విద్యార్థులు తమ డిగ్రీ పూర్తయిన వెంటనే ఉద్యోగాలలో చేరవచ్చని,ఇప్పటికే డిగ్రీ పూర్తి అయిన విద్యార్థులు ఒక వారం రోజుల్లో చెన్నైలోని తమ కంపెనీలో చేరవచ్చునని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఒక మంచి బహుళజాతి కంపెనీలో ఉద్యోగ అవకాశం కల్పించిన కళాశాల కరస్పాండెంట్ గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, ప్రిన్సిపాల్ తల్లపనేని ఉమ, వైస్ ప్రిన్సిపాల్ కిరణ్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ సుకుమార్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతుల్లో పూర్తిస్థాయిలో అవగాహన పెంచాలి



**కోవూరు,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన మార్పులతో రైతుల్లో పూ రిస్థాయిలో అవగాహన పెంచేలా వ్యవసాయ సహాయకులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న రైతుభరోసా కేంద్రంలో సోమవారం మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న వ్యవసాయ సహాయకులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొలంబడి కార్యక్రమాన్ని తప్పనిసరిగా ఏర్పాటు చేసి రైతుల్లో వారికి అవసంమైన సలహాలు , సూచనలు అందజేయాలన్నారు. అదేవిధంగా ఈ క్రాప్ నమోదు చేసుకోవడం వలన రైతులకు ఏయే ఉపయోగాలు ఉన్నాయో వారికి వివరించి సకాలంలో వాటిని పూర్తిచేసేలా దృష్టి పెట్టాలన్నారు. మండలంలో ఉన్న రైతుభరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఇచ్చిన ఎరువులకు సంబంధించిన నగదును ఎప్పటికప్పుడు మార్క్‌ఫెడ్‌లో జమ చేసేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ విషయంలో వ్యవసాయ సహాయకులు నిర్లక్ష్యం చూపడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి , తదితరులు ఉన్నారు.

## ప్రాథమిక స్థాయి నుంచి క్రీడల పట్ల చొరవ చూపాలి

**కోవూరు,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** విద్యార్థులు ప్రాథమిక దశ నుంచి కేవలం చదువే కాకుండా క్రీడల పట్ల కూడా దృష్టి సారిస్తే వారి మేదస్సు మరింత పదును పడుతుందని ఏఎస్‌డబ్ల్యూ మనోజ్ అన్నారు. కోవూరులోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి సముదాయంలో సోమవారం ఆయన చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి క్రీడలు ఏర్పాటు చేయడం వలన విద్యార్థుల్లో దాగి ఉన్న అనేక నైపున్యాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఇటువంటి క్రీడలు మానసిక ఉల్లాసం కలిగించడమే కాకుండా విద్యార్థుల్లో మంచి ఉత్సాహాన్ని నింపుతాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అన్ని వసతి గృహాల్లో విద్యార్థులకు ఇటువంటి క్రీడలు నిర్వహించేలా సంక్షేమాధికారులు చొరవ తీసుకోవాలన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమాధికారులు సునీత, పద్మ, మేరీ సుప్రజ, వెంకట్రావు, దయాకర్‌లు ఉన్నారు.

## ఆనం రామనారాయణరెడ్డిని కలిసిన సంగం నేతలు



**సంగం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త** మాజీ మంత్రి వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామానారాయణరెడ్డిని సంగం నేతలు కలిశారు.ఆత్మకూరు ఒ వివాహానికి వెళుతున్న ఆయన సంగం చెక్‌పోస్టు వద్ద నాయకుల్ని కలిసి ముచ్చటించారు.ఆ సందర్భంగా నాయకులకు ఆనం రామానారాయణరెడ్డికి శాలువాలు కప్పి పూలమాలలు వేశారు.ఈ సందర్భంగా నాయకులు ఆయన తో మాట్లాడుతు మీ పిలుపుకోసం ఎదురు చూస్తున్నామని చెప్పడం కొసమెరుపు.ఈ కార్యక్రమంలో కాకు వెంకటేశ్వర్లు యాద వ్,బాబు,శ్రీనివాసులునాయుడు తదితరులున్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల కొరత




కోవూరు,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : ఒక వైపు ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పూర్తిస్థాయిలో బలోపేతం చేసేందుకు ఒక్కొక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు వైద్యులను నియమించింది. ఇటీవల కాలంలో ఫ్యామిలీ ఫిజీషియన్ పేరుతో ప్రభుత్వం నూతన పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్యులు 3 రోజులు ఒకరు చొప్పున ఈ ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం చేపట్టాలని సూచనలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న ఇద్దరు వైద్యుల్లో ఒక డాక్టర్ ఫ్యామిలీ ఫిజీషియన్‌కు వెళ్తుండగా మరో డాక్టర్‌ను 15 రోజుల పాటు కుటుంబ నియంత్రణ శిక్షణ కు పంపడం జరిగింది. ఈ నేపథ్యంలో గత మూడు రోజులుగా ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు అందుబాటులో లేక వచ్చిన రోగులు ఉసూరుమంటూ వెనుతిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒక వైపు ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తున్నా కొంతమంది ఈ శాఖలోని అధికారుల నిర్లక్ష్యం వలన పేదలకు సకాలంలో వైద్యసేవలు అందలేని పరిస్థితి ఏర్పడింది. ఇపుంటికైనా జిల్లా అధికారులు స్పందించి ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెంటనే వైద్యుడిని నియమించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయమై జిల్లా డీఎంహెచ్‌వోను ప్రభాతవార్త వివరణ కోరగా వెంటనే వైద్యుడిని పంపేలా చర్యలు తీసుకుంటామని చెప్పడం కొసమెరుపు.

## పట్టభద్రుల ఎన్నికల్లో గెలిపించండి



**నెల్లూరు ఫిబ్రవరి 20, ప్రభాత వార్త-వైద్యం** తూర్పు రా యలసీయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపించాలని భారతీయ జనతా పార్టీ ఎమ్మె ల్సీ అభ్యర్ధిగా పోటీ చేస్తున్న సన్నారెడ్డి.దయాకర్‌రెడ్డి కోరారు. సోమవారం నెల్లూరు నగరం లోని జిల్లా కోర్టులో దయా కర్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ గత ప్రభుత్వాలు గ్రా డ్యుయేట్లను ఓటు బ్యాంకులుగానే వాడకున్నారన్నారు. తనను ఎమ్మెల్సీ అభ్యర్ధిగా గెలిపిస్తే గ్రాడ్యుయేట్స్ సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. విద్యావంతులందరు కూడా బీజేపీ, నరేంద్రమోదీ నాయకత్వం కోసం ఎదురుచూస్తున్నారన్నారు. జరగనున్న పట్టభద్రుల ఎన్నికల్లో వారు తమ ప్రథమ ప్రాధా న్యత ఓటును వేసి తనను గెలిపించాలని దయాకర్‌రెడ్డి కోరారు. ఈ ప్రచారంలో ఆయనతోపాటు బీజేపీ నాయకులు, ఎమ్మెల్సీ వాకాటి.నారాయణరెడ్డి, జిల్లా అధ్యక్షుడు గుండ్లపల్లి.భరత్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షు డు పి.సురేంద్రరెడ్డి, సన్నపురెడ్డి.సురేష్‌రెడ్డి, నెల్లూరు జిల్లా లీగల్‌సెల్ అధ్యక్షుడు దాసరి.ప్రసాద్, రాష్ట్ర బీజే పీ లీగల్‌సెల్ అధ్యక్షుడు దాసరి.రాజేంద్రప్రసాద్, కాయల.మధు, కుడుముల.గిరికూమార్‌గౌడ్, నరసిం హులునాయుడు, యర్రబోలు.రాజేష్, గడ్డం.విజయకుమార్, మొగరాల.సురేష్, రఘునాథ్‌రాజు, అశోక్ నాయుడు, బి.శ్రీనివాసులు, ఫణిరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడే బ్రాహ్మణపల్లిలో దివంగత నేత గౌతంరెడ్డి ప్రధమ వర్ధంతి



**మర్రిపాడు ,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** దివంగత నేత , మంత్రివర్యులు మేకపాటి గౌతంరెడ్డి మొదటి వర్ధంతి వేడుకలు మర్రిపాడు మండలంలోని బ్రాహ్మణపల్లిలోని వారి స్వగృహంలో మంగళవారం నాడు జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను భారీగా చేశారు. ఏర్పాట్లను నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డిలు దగ్గర ఉండి ఏర్పాట్లను పరిశీ లిస్తున్నారు. ఈ వర్ధంతి వేడుకలకు తెలం గాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని పలువురు మంత్రులు, రాజ్యసభ, పార్లమెంట్ సభ్యులు , గౌతంరెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారు. జిల్లా నలుమూలల నుంచి కూడా గౌతంరెడ్డి అభిమానులు మొదటి వర్ధంతి సందర్భంగా నివాళులర్పించేందుకు భారీగా తరలి వస్తున్నా రు. ముఖ్యంగా ఆత్మకూరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున గౌతంరెడ్డి అభిమానులు తరలి రానున్నారు.

## అలరించిన భరతనాట్యం



**ఉలవపాడు,ఫిబ్రవరి20,ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉలవపాడులో ఉన్న గంగాపార్వతీ సమేత నీలకంటేశ్వరస్వామి దేవస్థానంలో శివరాత్రి బ్రహోత్సవంలో భాగంగా నాలగవరోజు ఆలయంలో పలు కార్యక్రమాలు జరిగాయి.సోమవారం ఈ ఉత్సవాలలో భాగంగా మండల కైకాలచెట్ల భక్తబృందం వారి ఆధ్వర్యంలో నర్తన కళానిలయం వారిచే భరతనాట్యం ప్రదర్శన జరిగింది.సింగరాయకొండకు చెందిన నర్తన కళానిలయం వారు చిన్నారులచేత భరతనాట్యాన్ని ప్రదర్శించారు.గురువు శ్రీమతి రాజేశ్వరి సారధ్యంలో చిన్నారులు భరతనాట్యం చేసి పలువురిని అలరించారు.చిన్నారుల ప్రదర్శనస్థానిక ప్రజలను ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో నృత్యప్రదర్శనలో పాల్గొన్న చిన్నారులను గ్రామప్రజలు అభినందిం చారు.

## జిల్లా విద్యాశాఖ అధికారిణిని సత్కరించిన అపస్మా నాయకులు



**నెల్లూరు,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త-విద్య** నెల్లూరుజిల్లా నూతన విద్యాశాఖాదికారిగా బాద్యతలను స్వీకరించిన గంగా భవానిని జిల్లా ప్రయివేట్ స్కూల్ అసోసియేషన్ (అపస్మా) నాయకులు సోమవారం నగరంలోని ఆమె కార్యాలయంలో మర్యాధపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా అపస్మా రాష్ట్ర సీనియర్ ఉపాద ్యక్షులు నేతాజీ సుబ్బారెడ్డి,జిల్లా అధ్యక్ష్యకార్యదర్శులు శ్రీధర్,వెంకటరామయ్యలు ఆమెకు పుష్పగుచ్చాలు అందించి, శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. అసోసియేషన్ నాయకులు మాట్లాడుతు జిల్లాలో ప్రయివేట్ విద్యాసంస్థలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కోశాదికారి కృష్ణారావు, రమేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.